సెంట్రల్‌బ్యాంకు కాలనీ అధ్యక్షుడు జక్కిడి తిరుమల్‌రెడ్డి

ప్రధానకార్యదర్శి ఠాగూర్ రాకేశ్‌సింగ్

సెంట్రల్‌బ్యాంకు కాలనీ కార్యవర్గం

మన్సూరాబాద్, ఏప్రిల్ 7: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్‌బ్యాంకు కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కిడి తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బైరవ్‌రెడ్డి, విద్యాసాగర్, ప్రధానకార్యదర్శిగా ఠాగూర్ రాకేశ్‌సింగ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా హరీశ్‌రెడ్డి, కోశాధికారిగా డీజే గోవర్ధన్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా మధుసూదన్‌రెడ్డి, సురేశ్‌కుమార్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, జే.మధుసూదన్‌రెడ్డి, సలహాదారులుగా వినోద్‌ప్రసాద్, గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకెళ్లి వాటిని సత్వరమే పరిష్కరింపజేస్తానన్నారు.

పట్టు వస్త్రాలు.. ముత్యాల తలంబ్రాలతో..

సగర సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం వరకు మహా పాదయాత్ర

హయత్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద జెండా ఊపి ప్రారంభించిన సగర సంఘం ప్రతినిధులు

హయత్‌నగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరుతున్న సగర సంఘం నాయకులు

హయత్‌నగర్, ఏప్రిల్ 7: తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో హయత్‌నగర్ నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను సగర సంఘం నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. సగర కులస్తుల కుల గురువైన భగీరథుడి వంశస్తుడైన శ్రీరాముడి కల్యాణ వేడుకకు తమ జాతి నుంచి ప్రతియేటా ఆనవాయితీగా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలతోపాటు ముత్యాల తలంబ్రాలను ఆదివారం హయత్‌నగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సగర సంఘం నాయకులు పాదయాత్రగా బయలుదేరారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సగర సంఘం యువజన సంఘం అధ్యక్షుడు మర్క సతీశ్ ఆధ్వర్యంలో సగర కులస్తులు చేపట్టిన పాదయాత్రను సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది బోన్స్ వాన దేశ కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ్ సాగర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, స్పెషల్ గ్రేడ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సగరలు జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సత్యం సగర, ముఖ్య సలహాదారులు ఆర్.బి.ఆంజనేయులు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర సంఘం నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సగర వంశీయుల పాదయాత్ర ప్రారంభం

చంపాపేట, ఏప్రిల్ 7: భద్రాచలంలో ఈనెల 17న జరుగనున్న సగర వంశ చక్రవర్తి సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర సగర సంఘ కమిటీ సభ్యులు (ఉప్పరులు) పట్టు వస్త్రాలు, తలంబ్రాలు వడిబియ్యం సమర్పించేందుకు భద్రాచలానికి ఆదివారం పాదయాత్ర చేపట్టారు. అంతకుముందు కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయవాది ఉదయ్ సగర, గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, భగీరథ ఆత్మగౌరవ భవన సంక్షేమ సంఘం చైర్మన్ అస్కాని మారుతీ సగర జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్రలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, సభ్యులు మర్క సురేశ్, చీర్ల విష్ణు, ఆంజనేయులు, గణేశ్, తిరుమలేశ్, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి పాదయాత్రగా బయలుదేరిన రాష్ట్ర సగర సంఘ కమిటీ సభ్యులు

వనస్థలిపురం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, చింతల రవికుమార్ తదితరులు


సాహెబ్‌నగర్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, అబీద్ అలీ తదితరులు

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

వనస్థలిపురం, ఏప్రిల్ 7: ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో ముదబ్బీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోదర భావంతో దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలన్నారు. అందరి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, కొలిశెట్టి సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్‌లో..

సాహెబ్‌నగర్‌లోని జమా మజీద్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులకు సూచనలు చేశారు. వేసవిలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్వాహకుడు అబీద్ అలీని ఆమె అభినందించారు.

మార్గం రాజేశ్‌కు ఉగాది పురస్కార్-2024ను అందజేస్తున్న వేణుగోపాలచారి

మార్గం రాజేశ్‌కు ఉగాది పురస్కార్

ఆర్కేపురం, ఏప్రిల్ 7 : హైదరాబాద్‌కు చెందిన ఎలివేట్స్ ఎలైట్ సంస్థ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ వాసవి శ్రీముఖ్ ఆడిటోరియంలో ఉగాది వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ సముద్రాల వేణుగోపాలచారి ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌కు ఉగాది పురస్కార్-2024ను ప్రదానం చేశారు. మార్గం రాజేశ్ అనాథ విద్యార్థులను చేరదీసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు ఆయనకు ఉగాది పురస్కార్ 2024ను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 7: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని బీడీఎల్ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు దానకార్ణచారి అన్నారు. ఆదివారం హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను మలక్‌పేట నియోజకవర్గం పార్టీ నేతలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి కేవలం వారి సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పదేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో తాగు, సాగు నీరు కటకట ఏర్పడిందని ఎద్దేవా చేశారు. త్వరలో జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలందరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు సంతోష్ చారి, ఉపాధ్యక్షుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బీఆర్ఎస్ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న దానకర్ణాచారి, సంతోష్‌చారి, తదితరులు

మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ కాశిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు

మహనీయుల ఉత్సవాలను జయప్రదం చేయాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 7: మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. మహనీయుల ఉత్సవాల గోడ పత్రికను వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే, 14న అంబేద్కర్ జయంతి నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో సామాజిక సమానత్వం, హక్కుల కోసం పోరాడిన మహనీయులను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేశ్, అన్నపోసల వెంకటేశ్, బొమ్మ రఘురామ్‌నేత, దుర్గయ్య గౌడ్, సత్యప్రకాశ్, లింగస్వామి, రామస్వామి, సతీశ్‌కుమార్, యోగేశ్, వెంకటేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పెద్దపూర బ్రహ్మయ్య

ఆర్కేపురం, ఏప్రిల్ 7: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో కొత్తగా ఏర్పడ్డ సంఘం బాధ్యతలు సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నుపూజ పరశురాజ్ చేతుల మీదుగా బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షుడిగా బ్రహ్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీ కుల గణనను చేపట్టాలని కోరారు. అదే విధంగా ఉద్యోగ ప్రమోషన్ రిజర్వేషన్ కల్పించి బీసీ సబ్ ప్లాన్ కింద పదిలక్షల కోట్లు ఇవ్వాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలు వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఫెడరేషన్లకు చైర్మన్‌లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు మద్దెల వినయ్ కుమార్, కోశాధికారి పున్నం రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగం సుభాష్‌యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు శ్రీరాములు, విట్టల్, చైతన్య, మాధురి, రేణుక, మల్లేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

పరామర్శ.. ఆర్థిక సాయం

మహేశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఏప్రిల్ 7: జిల్లెగూడకు చెందిన మహేశ్ (రిపోర్టర్) తండ్రి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆదివారం మహేశ్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.. రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే వెంట బడంగ్‌పేట డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పరుల హితాన్ని కోరుకోవాలి

ఆమనగల్లు, ఏప్రిల్ 7: ప్రతి ముస్లిం అల్లా అడుగుజాడల్లో నడుస్తూ పరుల హితాన్ని కోరుకోవాలని జామియా మసీద్ ఇమామ్ మౌలానా అబ్దుల్ వహీద్ సూచించారు. శని వారం రాత్రి పట్టణంలోని జామియా మసీద్ లో, అహ్మద్దేహిలాల్ మహమ్మదీయ మసీద్‌లో షబే ఖదర్ పండుగను ఘనంగా జరు పుకొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు తరా వి నమాజ్ బయాన్‌లను మౌలానాలు నిర్వ హించారు. ఆయా మసీ ద్‌ల అధ్యక్షుల ఆధ్వర్యంలో మసీద్ ఇమా మ్‌లు వహీద్, అతీఫ్‌లను ఘనంగా సత్కరించారు.

మంచినీటి వృథాను అరికట్టాలి

మన్సూరాబాద్, ఏప్రిల్ 7: మంచినీటి వృథాను అరికట్టి భవిష్యత్తు తరాల మనుగడకు పునాదులు వేసే ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలని సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు కరణం శ్రీకాంత్ తెలిపారు. సేవ్ వాటర్ సేవ్ లైఫ్ పేరుతో మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారాస్టేట్స్‌కాలనీలో ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మంచినీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరణం శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలు, వాహనాల పరిశుభ్రత పేరుతో కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా నీటిని వృథా చేస్తున్నారని తెలిపారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే నీరు దొరకక ప్రజలు అల్లాడి పోతున్నారని కనీసం తాగునీరు లభించని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రతి చుక్కా నీటిని ఒడిసి పట్టుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని సూచించారు. కాలనీవాసులు ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సహారాస్టేట్స్‌కాలనీలో సుమారు 1200 కుటుంబాలు నివసిస్తున్నాయని కాలనీలో ఇప్పటి వరకు మంచినీటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని ఎవరైనా కాలనీవాసులు నీటిని వృథా చేస్తూ రోడ్లపైకి వదిలితే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల రాఘవేందర్, కోశాధికారి జగత్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథ్, కాలనీవాసులు కరుణాకర్‌రెడ్డి, కోట్ల శ్యామ్, కృష్ణమోహన్, సౌభాగ్యలక్ష్మి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సహారాస్టేట్స్‌కాలనీలో మంచినీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న కాలనీ అధ్యక్షుడు కరణం శ్రీకాంత్ తదితరులు

పంచాంగం ఆవిష్కరణ

బడంగ్‌పేట, ఏప్రిల్ 7: బడంగ్‌పేటలోని పద్మావతి అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం క్రోధి నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు రాఘవ రావు, విరాట్ స్వరూప్, చక్రవర్తులు జగన్మోహనాచార్యులు, నవీన్, రాంబాబు, ప్రకాశ్, శ్రీనివాస్ రావు, కార్తీక్, భార్గవి, సంతోష్ కుమార్ ఉన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

కందుకూరు, ఏప్రిల్ 7 : యువకులు క్రీడల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. దెబ్బడగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ కికెట్ క్రీడల్లో రాణించిన రాయల్ చాలెంజ్ మొదటి జట్టు విజేతకు నియోజకవర్గం బీజేపీ పార్టీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి రూ.లక్ష, రెండో జట్టుకు రూ.50వేలను రాజేందర్‌రెడ్డి అందజేశారు.

ప్రమీలకు ఉగాది పురస్కారం

తెలుగు ఉపాధ్యాయురాలు ప్రమీలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

రామంతాపూర్, ఏప్రిల్ 7: సామాజిక రంగం, తెలుగు భాష కోసం విశేష కృషి చేసిన రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు ప్రమీలకు ఉగాది పురస్కారం లభించింది. ఈ మేరకు ఆదివారం సృజన ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పలువురు ప్రముఖులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ సన్మానాలు బాధ్యతను పెంచుతాయన్నారు.

నిలువ నీడలేదాయే..!

కందుకూరు, ఏప్రిల్ 7: భానుడి భగభగతో వాతావరణం నిప్పులకొలిమిలా మారడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో కందుకూరు మండల కేంద్రలో ఆర్టీసీ బస్ స్టాప్‌లో షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు ఎండలో బస్ కోసం నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమీపంలోని దుకాణాల వద్దకు వెళ్లి నీడకు నిల్చుంటున్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిలోని కందుకూరు, దెబ్బడగూడ, రాచులూరు, కొత్తూరు, కొత్తగూడ తదితర బస్ స్టాపుల్లో ప్రయాణికులు వేచి ఉండేందుకు షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండలో బస్సుకోసం వేచి ఉన్న ప్రజలు

ఎండకు తట్టుకోలేక దుకాణాల ముందు కూర్చున్న ప్రయాణికులు

కర్మన్‌ఘాట్ గౌడ సంఘం అధ్యక్షుడిగా చేగోని సుదర్శన్ గౌడ్

ఎల్బీనగర్, ఏప్రిల్ 7: కర్మన్‌ఘాట్ గౌడ సంఘం అధ్యక్షుడిగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కమిటీ మాజీ చైర్మన్, గడ్డిఅన్నారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చేగోని సుదర్శన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కర్మన్‌ఘాట్ గౌడ సంఘం ప్రతినిధులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్మన్‌ఘాట్ గౌడ సంఘం అడహక్ కమిటీ సభ్యులు పాలెం భిక్షపతి గౌడ్, సురిగి పెంటయ్య గౌడ్, ఎరుకల రాజు గౌడ్, చేగోని విఠల్ గౌడ్, గోరిగె బాబు గౌడ్, సుంకరి రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు గొరిగే సురేశ్ గౌడ్, లోతుకుంట రఘుపతి గౌడ్, చేగోని అశోక్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దశరథ్ గౌడ్, మల్లేశ్ గౌడ్, కృష్ణ గౌడ్, రాకేశ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మధు గౌడ్, విశ్వనాథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, జగదీశ్ గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.